తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
09 జనవరి 2026
పేజీలు : 05
Follow :





సైకిల్ డొక్కు
జీవితం తుక్కు..
విసిరేసిన మెతుకులు
ఆ జీవితపు బతుకులు
అబ్దుల్ హుస్సేన్ సంపాదన
దిన్ కా దోసా..
అల్లా రహం కరే..
సచార్ కమిటీ కా సచ్ఛీబాత్..
మాదిగోళ్లతో సమానమే ముస్లిముల జీవితాలు

# ఎస్టీపీల సివిల్ పనులల్లో వేగం పెంచాలి

## కొత్త ఎస్టీపీల పనులు సమీక్షించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** కొత్త సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్ల(ఎస్టీపీల) నిర్మాణ పనులల్లో వేగం పెంచాలని, ఇందుకు తగ్గట్లుగా ప్రణాళికబద్ధంగా పనులు జరగాలని ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. నూతనంగా అమృత్- 2.0 పఅబశ్రీశ్రీథఅబశ్రీశ్రీకంలో భాగంగా నిర్మించే 39 ఎస్టీపీల నిర్మాణంపై గురువారం ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి ఎస్టీపీ విభాగ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొషన్ ప్రాంతాల్లో ప్రభుత్వం అమృత్- 2.0 పథకంలో భాగంగా రూ.3,849.10 కోట్ల వ్యయంతో మురుగు శుద్ధి కేంద్రాల నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇచ్చింది. రెండు ప్యాకేజీ - 2 కింద నిర్మించనున్న 39 ఎస్టీపీల పురోగతిని ఆయన అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే అనుమతులు లభించిన స్థలాలలో సాయిల్ టెస్టులు పూర్తి చేసి వెంటనే ఎస్టీపీ నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. భూమికి సంబంధించిన సమస్యలు ఉన్న ప్రాంతాల్లో త్వరగా సమస్యలు పరిష్కరించుకొని, అనుమతులు తెచ్చుకునేలా అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని సూచించారు. ప్రతీ ఎస్టీపీకి సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి ఆ పక్షం రోజులు చేయాల్సిన పనులపై చెక్లిస్టు రూపొందించుకొని, కచ్చితంగా పక్షం రోజుల్లో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ చెక్లిస్టు వివరాలు జలమండలి అధికారుల వద్ద, సైట్ ఇంజనీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధుల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. భూవివాదాలు లేకుండా భూమి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఎస్టీపీల నిర్మాణానికి ప్లాన్లను వెంటనే ఖరారు చేయాలని ఆయన ఆదేశించారు. భూవివాదాలు ఉన్న ప్రాంత స్థానిక కలెక్టర్ లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయమని ఎస్టేట్ ఆఫీసర్ కు సూచించారు. భూవివాదాలు ఉన్న ప్రాంత ఎస్టీపీల నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రాంతంలో భూమిని గుర్తించాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

అలాగే స్థలాభావం వద్ద తక్కువ స్థలంలో ఎక్కువ సామర్థ్యం నిర్మించే అవకాశాలను అవకాశాలను అధ్యనం చేసి దానికి సంబంధించిన టెక్నాలజీని అన్వేషించాలని అధికారులను ఎండీ కోరారు. పనులు మొదలు పెట్టిన మొదలు తుదివరకు ఎస్టీపీ ప్రాజెక్టు నిర్మాణం సంబంధించిన టైం లైన్లను నమోదు చేసి సమర్పించమని అధికారులను ఆదేశించారు. అలాగే వీలైనంత త్వరగా సాయిల్ టెస్టులను కూడా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, సైట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# వెంచర్‌లో నక్షబాట ఉంది

## నిర్మాణ పనులు ఆపాలని అధికారులకు గ్రామస్తుల ఫిర్యాదు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం వేముల్ నర్వ గ్రామ శివారులో ఉన్న ఓ ప్రైవేట్ వెంచర్ లో నక్ష్యబాట ఉందని వెంచర్ నిర్మాణ సమీపంలో ప్రభుత్వ భూమి ఉందని దానిని గుర్తించి కాపాడాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు కేశంపేట మండల తాహసిల్దార్ రాజేందర్ రెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు (ఎఫ్ టిఎల్) నక్ష్యబాట ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా చూడాలని విన్నవించారు స్పందించిన తహసిల్దార్ అధికారులను పంపించి సర్వే చేసి హద్దులు చూపిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణ నరసింహ వార్డు సభ్యులు మల్లేష్ మహేష్ శివకుమార్ శంకర్ మహేష్ శ్రీకాంత్ అశోక్ జగత్ రెడ్డి దాసు శ్రీకాంత్ చారి కార్తీక్ కృష్ణ తదితరులు ఉన్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్‌ను తిరిగి సాధించుకున్న కాలనీ అసోసియేషన్ కొత్త కమిటీ




**కాప్రా, జనవరి 8 (జనంసాక్షి) :** గత 12 సంవత్సరాలుగా జటిలంగా మారిన షాపింగ్ కాంప్లెక్స్ సమస్యను జై జవాన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎట్టకేలకు తిరిగి సాధించుకున్నదని కాలనీ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ లు పేర్కొన్నారు. జిహెచ్ఎంసి, కోర్టులో అపరిష్కృతంగా ఉన్న జై జవాన్ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ తిరిగి కాలనీ అసోసియేషన్కు 50 శాతం అర్హత కల్పిస్తూ జిహెచ్ఎంసి అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీ అసోసియేషన్ కార్యాలయంలో కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కాలనీ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్, లైన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన సమావేశంలో కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు కే.ఉపేందర్ రెడ్డి, పత్రి శ్రీనాథ్ లు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా కాలనీకి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ ఆదాయం కాలనీ అసోసియేషన్కు రాకుండగా, కొంతమంది వ్యక్తుల కారణంగా కోల్పోయి కాలనీ అభివృద్ధికి నిధులు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో సిహెచ్ఎంసి అధికారుల సహకారంతో పెట్టకేలకు జేజేవన్ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ నిధులు సగభాగం కాలనీకి మిగిలిన సగభాగం జిహెచ్ఎంసి కి వచ్చే విధంగా జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్లో ప్రత్యేకమైన గెజిట్ విడుదలవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. ఇది చారిత్రాత్మక విజయమని ఈ విజయాన్ని ఇచ్చిన వారందరికీ అంకితం చేస్తున్నామని స్పష్టం చేశారు. జిహెచ్ఎంసి అధికారులు త్వరలో ఇట్టి షాపింగ్ కాంప్లెక్స్ షాపులను అధికారికంగా వేలం వేస్తారని తథనంతరం అట్టి షాపింగ్ కాంప్లెక్స్ ల ద్వారా వచ్చే అద్దె జై జవాన్ కాలనీ అసోసియేషన్కు, చెందుతాయని జీవో సారాంశాన్ని వివరించారు. అధికారంలోకి వచ్చిన కేవలం కొద్ది రోజుల్లోనే ఇలాంటి ఘన విజయం సాధించి షాపింగ్ కాంప్లెక్స్ ను తిరిగి పొందగలిగామని వేడుకలు నిర్వహించారు. భవిష్యత్తులో కాలనీ అభివృద్ధికి కావలసిన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్వైజర్ లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి, ఎస్పి రావు, ఎస్ ఎం సాహెబ్, ఎస్ ఏ సలీం, ఇబ్రహీం, యాదగిరి రెడ్డి, షణ్ముఖం, ఎలీషా, జిఎం పాషా, షేక్ అల్లా బక్ష, వేణుగోపాల్, బాలరాజ్, సుందర్, వెంకట్ రెడ్డి ,రత్తయ్య చౌదరి, మహబూబ్ షహీ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఎస్ఎన్ ఫ్రైడ్ మల్టీప్లెక్స్

## ప్రారంభించిన కేంద్రమంత్రి, సుడా చైర్మన్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 08 (జనంసాక్షి) :** కరీంనగర్ పట్టణం లో కిసాన్ నగర్ పరిధిలో జూడియో షాపింగ్ మాల్ పైన మాల్ లో నాలుగు స్క్రీన్ లా ఎస్ ఎన్ ఫ్రైడ్ మల్టీప్లెక్స్ ను గురువారం రోజు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ఎస్ఎన్ ఫ్రైడ్ మల్టీప్లెక్స్ ప్రారంభించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... కరీంనగర్ స్మార్ట్ సిటీకి అనుగుణంగా అనేక మల్టీప్లెక్స్ లు కరీంనగర్ కు వస్తున్నాయన్నారు. ఎస్ ఎన్ ఫ్రైడ్ మల్టీప్లెక్స్ కరీంనగర్ కు రావడం కరీంనగర్ ప్రజలు వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. మల్టీప్లెక్స్ లో సినిమాలు చూడాలంటే హైదరాబాదు లాంటి ప్రాంతాలకు వెళ్లేవారమని మల్టీప్లెక్స్ లు మన కరీంనగర్ ప్రాంతానికి రావడం మనకెంతో గర్వకారణమని వారు తెలిపారు. నాలుగు స్క్రీన్లు ఎస్ ఎన్ ఫ్రైడ్ మల్టీప్లెక్స్ లో చూడడం చాలా ఆనందంగా ఉందని, యువతకు అనుకూలంగా యాజమాన్యం అన్ని సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఎస్ ఎన్ ఫ్రైడ్ మల్టీప్లెక్స్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగ్ రావ్**



**కేశంపేట, జనవరి 8 (జనంసాక్షి) :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు అన్నారు. మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను గ్రామ సర్పంచ్ పల్లె ఆనంద్ తో కలిసి నర్సింగ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ... క్రీడలు శరీర దారుధ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత తాము ఎంచుకొన్న క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. అనంతరం టోర్నమెంట్ లో పాల్గొనే ఐదు టీమ్ ల క్రీడాకారులకు గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ టీ షర్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నరేష్, నాయకులు త్రిప్పిశెట్టి సుదర్శన్, జగన్మోహన్ రెడ్డి, రాములు గుప్తా, సత్యనారాయణ, పల్లె అంజయ్య, దశరథ్, అశోక్, లింగం, ఉదయ్ కుమార్ గౌడ్, కుమారస్వామి , మహిపాల్ రెడ్డి, సుబాహన్, వెంకట్ రాం రెడ్డి, మల్లేష్ గౌడ్, కర్ణాకర్ , అరవింద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**మాజీ ఎంపీపీ వై.రవీందర్ యాదవ్**



**కేశంపేట, జనవరి 8 (జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీపీ వై.రవీందర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించే నిర్దవెల్లి ప్రీమియర్ లీగ్ – సీజన్ 7 క్రికెట్ టోర్నమెంట్ పోటీల నిర్వహణ కోసం 50 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ... క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా మంచి అలవాట్లను నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తోట వెంకటేష్, మాజీ సర్పంచ్ జంగయ్య, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉమాపతి, నాయకులు చాకలి జంగయ్య, రమేష్, రాము, చెన్నయ్య, బచ్చయ్య, బీరయ్య, వెంకటయ్య, మల్లయ్య, బాలరాజు, అశోక్, మహేందర్ , ఫైజల్ ఖాన్, శ్రీశైలం, శ్రీను, శ్రీశైలం, రమేష్ నిరంజన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నర్సరీ పనులు ప్రారంభం

**కేశంపేట, జనవరి 8 (జనంసాక్షి) :** మండల పరిధిలోని బోదునం పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్ ఆధ్వర్యంలో నర్సరీ పనులను ప్రారంభించారు. నర్సరీలోని మొక్కలను శ్రద్ధగా పెంచాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హరీశ్వర్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి సాయి ప్రసాద్ , నాయకులు వెంకటయ్య, బీరప్ప, కిష్టయ్య పాల్గొన్నారు.



## మణికొండ వాటర్ బిల్లుల సమస్యపై రామకృష్ణారెడ్డి స్పష్టీకరణ



**రాజేంద్రనగర్, జనవరి 8 (జనంసాక్షి):** రెండు వారాల క్రితం మాజీ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి మణికొండ నివాసితులు ఎదుర్కొంటున్న వాటర్ బోర్డు సమస్యలను వాటర్ వర్క్స్ ఎండీ, జీఎం ల దృష్టికి తీసుకువచ్చామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వాటర్ బోర్డు 56 నెలల భారీ బకాయిలతో బిల్లులు జారీ చేస్తూ కొత్తగా క్యాన్ నంబర్లు కేటాయించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇంత పెద్ద మొత్తంలో బకాయిలను మాఫీ చేయాలని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇప్పటికే జలమండలి ఎండీకి లేఖ రాసిన విషయాన్ని రామకృష్ణ రెడ్డి గుర్తు చేశారు. ఈ అంశంపై తుది నిర్ణయం ఇంకా రావాల్సి ఉందని కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ తో కలిసి తెలిపారు. ప్రజలు అనవసరంగా ఇబ్బందులు పడకుండా ఈ సమస్యపై త్వరితగతిన అనుకూల నిర్ణయం తీసుకుని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని రామకృష్ణ రెడ్డి జలమండలి మేనేజింగ్ డైరెక్టర్‌ను కోరారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**మరుపల్లి జనవరి 08 (జనంసాక్షి):** గురువారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెంది నానమ్మ గొల్ల ముసలి మాన్యమ్మ ఆకస్మికంగా మరణించడం జరిగింది. ఇట్టి విషయం పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మర్పల్లి మండల ధ్యక్షులు, రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల కొరకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపడంతో మాజీ సర్పంచ్ ఇందిర అశోక్, మాజీ ఉప సర్పంచ్ మొయిజ్, రవి, మండల మైనారిటీ అధ్యక్షులు షఫీ, లక్ష్మయ్య, పార్టీ నాయకులు సునీల్, బాలేష్ రమేష్ గోపాల్ నారాయణ మొయిజ్శ్రీను, మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

## మాధవన్ జీ నర్సింగ్ కాలేజ్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే



**మహేశ్వరం,జనవరి8(జనంసాక్షి):** మహేశ్వరం మండలం మొహబ్బత్ నగర్ గ్రామ రెవిన్యూ పరిధిలోని అవేర్ భగవతి పురంలో మాధవన్ జీ నర్సింగ్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే ను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవేర్ సంస్థ చైర్మన్ మాధవన్ జీ మాట్లాడుతూ...విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. అనంతరం నర్సింగ్ కాలేజ్ ఎండీ తరుణ్ మాట్లాడుతూ...మాధవన్ జీ నర్సింగ్ కాలేజ్ ప్రారంభించిన మొదటి సంవత్సరములోనే 50 సీట్లు నిండినవన్నారు. ఈ కార్యక్రమంలో అవేర్ కార్యనిర్వహణ అధికారి వెంకన్న,అవేర్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో కొలవాలి

- నియమ నిష్టలతో శివదీక్ష చేపట్టాలి
- ప్రతి రోజు శివనామ పంచాక్షరి పఠించాలి
- కిరణ్ కుమార్ స్వామి



**తాండూరు జనవరి 8(జనంసాక్షి):** పరమేశ్వరు భక్తిశ్రద్ధలతో కొలవాలని కిరణ్ కుమార్ స్వామి పేర్కొన్నారు. బుధవారం యాలాల మండలం దేవనూర్ గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ స్వామి శివమాలాను ధరించారు. ఈ సందర్భంగా తాండూరు పట్టణంలోని శ్రీ బావి భద్రేశ్వర స్వామి ఆలయంలో నియమ నిష్ఠలతో శివమాలదరణ ధరించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ స్వామి మాట్లాడుతూ నలభై రెండు రోజులపాటు నియమనిష్టలతో పరమేశ్వరుని భక్తిశ్రద్ధలతో కొలవాలని కోరారు. అదేవిధంగా ప్రతిరోజు క్రమం తప్పకుండా శివ నామ పంచాక్షరి మంత్రాన్ని పఠించాలన్నారు. భక్తిశ్రద్ధలతో పరమేశ్వరుని కొలిస్తే సకల శుభాలతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. ఉపవాస దీక్షతో పరమేశ్వరుని కొలుస్తూ భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం

**లయన్స్ క్లబ్ అధ్యక్షుడు:శరణ్ బసప్ప**

**తాండూరు జనవరి 8(జనంసాక్షి)** లైన్స్ క్లబ్ ఆఫ్ తాండూర్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షులు శరణు బసప్ప పేర్కొన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ తాండూరు హంగర్ రిలీఫ్ వారోత్సవాలు ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎఫి సింగ్ జన్మదినోత్సవం సందర్భంగా 2వ రోజు గురువారం తాండూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇంద్రనగర్ వార్డ్ నెంబర్ 2లోనిస్లమ్ ఏరియాలో లైన్స్ క్లబ్ సభ్యులు అన్నదాతగా సంఘప్ప సమక్షంలో 180మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు. శరణ్ బసప్ప మాట్లాడుతూ.. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అనేక సేవా కార్యక్రమాలు అందించామని గుర్తు చేశారు ఇక ముందు కూడా సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ట్రెజరర్ గౌరీశంకర్,సంగప్ప,. భోజిరెడ్డి, వరప్రసాద్ గణాతే,గోపాలకృష్ణ యాదవ్, పాల్గొన్నారు.



## మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్లకు శంకుస్థాపనలు



**చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**శంకర్ పల్లి ఏప్రిల్ 06 (జనంసాక్షి):** మండలంలోని లక్ష్మారెడ్డి గూడ, గాజుల గూడా, అంతప్ప గూడ, కొత్తపల్లి గ్రామాలలో గురువారం ఎమ్మెల్యే కాలె యాదయ్య సిసి రోడ్లు, వీధిలైట్లు గాను ప్రభుత్వం కోటి 10 లక్షల రూపాయలు మంజూరు కావటంతో ఆయా గ్రామాలలో శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు పెద్ద ఎత్తున మంజూరు చేస్తుండడం సంతోషకరమని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామాలలో ప్రధానంగా ప్రజలకు కావలసిన సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు,వీధిలైట్లు అంతర్గత రోడ్లు అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు నోచుకోని పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పేద ప్రజలకు మేలు జరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డిగూడ సర్పంచ్ దివ్య గోవర్ధన్, గాజుల గూడా సర్పంచ్ అనుష ప్రశాంత్ రెడ్డి, అంతప్ప గూడ సర్పంచ్ బీరయ్య, కొత్తపల్లి సర్పంచ్ బల్వంత్ రెడ్డి ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు, ఆయా గ్రామాల ప్రజలు అధికారులు ఉన్నారు.



### పిల్లలకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వద్దు

# ప్రముఖ సినీ మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి

**కాప్రా, జనవరి 8 (జనంసాక్షి) :** విద్యార్థులకు చిన్న పిల్లలకు స్మార్ట్ ఫోన్లో ఇవ్వకూడదని ఇస్తే వాటి వల్ల అనేకమైన దుష్ఫలితాలు వస్తున్నాయని సినీ ఆర్టిస్ట్ మిమిక్రీ శివారెడ్డి అన్నారు. కుషాయిగూడ శ్రీ చక్రి విద్యా నికేతన్ స్కూల్ 37వ వార్షికోత్సవానికి శివారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో జనరేషన్ మారిందని చిన్నారులు విద్యార్థులు స్మార్ట్ ఫోన్ లకు బానిసై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని స్మార్ట్ఫోన్లో నుంచి బయటికి రావాలని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు పలికారు ఒక విద్యార్థి మంచి స్థాయికి ఎదగాలన్న తల్లిదండ్రుల బాధ్యత విద్యా బోధనలు నేర్పించే గురువులది గురుతరమైన బాధ్యత ఉండాలన్నారు విద్యార్థులు తలుచుకుంటే ఏ రంగంలోనైనా రాణించగలుగుతారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు. విద్యార్థులు తన సృజనాత్మను వెలుగులోకి తేవాలని నేడు రేపటి భవిష్యత్ తరాలు మీదేనని మంచి భావిత పౌరులుగా తయారు కావాలని బండారు లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ చక్రి విద్యానికేతన్ గత 37 ఏళ్లుగా ఎన్నో మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ఇచ్చిందని కొనియాడారు విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో బాల్య దశ నుండే రాణించాలని బొంతు శ్రీదేవి యాదవ్ పిలుపునిచ్చారు శ్రీ చక్రి విద్యానికేతన్ వ్యవస్థాపకులు ఫౌండర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత 37 ఏళ్లుగా చక్రి విద్యానికేతన్ కుషాయిగూడలో ఉంటూనే విద్యారంగంలో అనేకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు విద్యార్థులను మంచి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ప్రతాపరెడ్డి అన్నారు విద్యార్థులను ప్రతి రంగంలో భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని శ్రీ చక్రి విద్యానికేతన్ డైరెక్టర్ డాక్టర్ చక్రధర్ రెడ్డి వ్యాఖ్యానించారు ఈ 37వ వార్షికోత్సవ సభలో విద్యార్థులు అలరించిన నృత్య ప్రదర్శనలు డాన్సులు బస్మాసురుని నాటిక మోహిని రూపం డాన్స్ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి రాత్రి రెండు గంటల వరకు వార్షికోత్సవ సభ జరిగింది



విద్యార్థుల తల్లిదండ్రులు కుర్చీలోనే కూర్చుండి ఎక్కడ కదలకుండా రెండు గంటల వరకు విద్యార్థుల డాన్సులు ఆటపాటలు వీక్షించారు 2025 లో పదవ తరగతిలో శ్రీ చక్రి విద్యా నికేతన్ తాపరుగా వచ్చిన విద్యార్థులకు 5000 రూపాయల చొప్పున నగదు పారితోష్కం చైర్మన్ ప్రతాప్ రెడ్డి ప్రతాప్ రెడ్డి మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డి చక్రధర్ రెడ్డిల చేతుల మీదుగా నగదును అందజేశారు భవిష్యత్తులో కూడా ఉన్నత శిఖరాలకు ఎదగాలని స్కూల్ యజమాన్యం ఆకాంక్షించింది ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ప్రధానం చేశారు శ్రీ చక్రి విద్యా నికేతన్ స్కూలు 37 సంవత్సరాల క్రితం ప్రారంభానికి నోచుకుంది ఈ స్కూల్ ఏర్పడి నప్పుడు చుట్టుపక్కల ఒక ఇల్లు కూడా లేదని చక్రి విద్యా నికేతన్ స్కూల్ నే చక్రిపురం కాలనీ ఏర్పడిందని స్కూల్ యజమాన్యం చైర్మన్ ప్రతాపరెడ్డి ప్రక టించారు పేద విద్యార్థులకు కూడా తమ వంతు సహాయ సహకారాలు క్రమ శిక్షణ విద్యార్థుల ప్రతిభ అన్నిట్లలో ప్రత్యేకమైన గుర్తింపుని ఇస్తామని ప్రతాప్ రెడ్డి ఉద్ఘటించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుంది

### మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిడాక్టర్ మెతుకు ఆనంద్

**మోమిన్ పేట జనవరి 8 (జనంసాక్షి):** గురువారం మోమిన్ పేట లోని ఏజేఆర్ ఫంక్షన్ హల్ లో జరిగిన మోమిన్ పేట్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ మద్దతు తెలిపిన గెలిచినా మరియు పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థుల సన్మాన కార్యక్రమం లో మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో కలిసి పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచ్ అనేది పవర్ ఫుల్ పోస్ట్ సర్పంచ్ లేకుంటే గ్రామంలో ఏ కార్యక్రమం జరగదు.కాంగ్రెస్ ప్రభుత్వం లో కరెంట్ ఎప్పుడూ ఉంటుందో, ఎప్పుడూ పోతుందో రోజు చూస్తూనే ఉన్నాం. అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రోజు జనరేటర్ పెట్టుకున్నారు. వీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో 24 గంటలు కరెంటు ఉండేది. గ్రామాల్లో కేసిఆర్ అమలుచేసిన పనులు చేయండి మిమల్ని ప్రజలు గుర్తుపెట్టుకుంటారు. మీమీద తప్పుడు కేసులు పెడితే ఎవరు భయపడవద్దు మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది. తప్పుడు కేసులు పెట్టిన వాల్ల పేర్లు పింక్ బుక్‌లో రాసుకుంటున్నం. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి అక్రమ కేసులు పెట్టలేదు, మనం అనుకుంటే రేవంత్ రెడ్డి ఆరోజు ప్రజల్లో తిరగకపోతుండే. కొత్తగా గెలిచిన సర్పంచ్ లకు ప్రభుత్వం డబ్బులు ఆపేస్తే పార్టీ దృష్టికి



తీసుకురండి. పార్టీ మీకు అండగా ఉంటుంది ఎవరు అధైర్యపడద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈ డబ్ల్యూ ఐడిసి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షు డు డి వెంకట్ మండల సర్పంచ్ మాజీ చైర్మన్ హరి శంకర్ గౌడ్ ఎంపీటీసీల పురం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిమరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించిన

### హయత్ నగర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**హయత్ నగర్, జనవరి 08 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు హైదరాబాద్ లోని రాష్ట్రపతి నిలయం క్షేత్ర పర్యటను విద్యార్థులు సందర్శించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ తెలుగు, ఆంగ్లం, గణితం, అర్థ శాస్త్రం, వృక్ష శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధాచార్యులు డాక్టర్ పి. సురేష్ బాబు జెండా ఊపి ప్రారంభించారు. 40 మంది విద్యార్థులు, 5 మంది అధ్యాపకులు వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సందర్శించారు. బోటనికల్ గార్డెన్, వైబ్రేంట్ ఫ్లవర్ ఎగ్జిబిషన్, ఉద్యాన్ ఉత్సవ్, కిచెన్ టన్నెల్, ఏకో బజార్ లను సందర్శించారు. ఈ కార్యక్రమం లో అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి. నర్సింహా, వైస్ ప్రిన్సిపాల్ వి. ఇందిర, వృక్ష విభాగం అధ్యక్షులు డాక్టర్ యాదగిరి, ఆంగ్ల విభాగం అధ్యక్షులు డాక్టర్ మక్ల,



విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఫ్లై టు ఫుకెట్' ప్రచారాన్ని ప్రారంభించిన గ్లో బై కీర్తిలాల్స్

**ఖైరతాబాద్, జనవరి 08 (జనంసాక్షి) :** ప్రపంచంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన సదరన్ థాయిలాండ్‌లోని ఫుకెట్‌కు వెళ్లేందుకు తమ వినియోగదారులకు అవకాశం కల్పిస్తున్నట్టు కీర్తిలాల్స్ ప్రతినిధి సూరజ్ శాంత కుమార్ తెలిపా రు. ఈ మేరకు గ్లో బై కీర్తిలాల్స్ షోరూమ్ లో గురు వారం 'ఫ్లై టు ఫుకెట్' పేరుతో ఆకర్షణీయమైన కొత్త ప్రచారాన్ని ప్రకటిం చారు. అనంతరం మాట్లాడుతూ తమ వద్ద నగలు కొనుగోలు చేసి, స్లోగన్ ను పంచుకోవడం ద్వారా ఫుకెట్‌కు రొమాంటిక్ జంటల విహారయాత్రను గెలుచుకునే అవకాశాన్ని పొందవ చ్చున్నారు. సమకాలీన నేచురల్ డైమండ్ జ్యువెలరీ బ్రాండ్ అయిన గ్లో బై కీర్తిలాల్స్ చక్కటి ఆభరణా లు, సృజనా త్మకత, మరపురాని అంతర్జాతీయ విహారయాత్రను ఏకం చేస్తూ ప్రచారంలో భాగంగా గ్లో బై కీర్తిలాల్స్ నుండి ఆభరణాలను కొనుగోలు చేసే వినియో గదారులు ఒక ప్రత్యేక స్లోగన్ కాంటె స్ట్‌లో పాల్గొనే అవకాశాన్ని పొందు తారని చెప్పారు. దీని ద్వారా ప్రపంచంలో అత్యంత ప్రాచుర్యం పొం దిన ఉష్ణమండల గమ్యస్థానాల్లో ఒకటైన ఫుకెట్‌కు విలాసవంతమైన జంటల విహారయాత్రను గెలుచు కోవచ్చని అన్నారు. ఉత్సాహాన్ని మరింత పెంచు తూ, గ్లో బై కీర్తిలాల్స్ పరిమిత కాలానికి మేకింగ్ ఛార్జీలపై 20 శాతం, డైమండ్ విలువపై 26 శాతం ప్రత్యేక తగ్గింపులను అందిస్తోందన్నారు. ఈ ప్రత్యే క ఆఫర్ ద్వారా వినియోగదారులు సొగసైన, రోజువారీ ఉపయోగానికి అనువైన సహజ వజ్రాల ఆభరణాలు లేదా భావోద్వేగాన్ని ప్రతిబింబించే అర్థవంతమైన బహుమతుల్లో పెట్టుబడి పెట్టడా నికి ఇది సరైన సమయం అని చెప్పారు. ఈ ప్రచారంలో భాగంగా పాల్గొనేవారిని ఆధునిక లగ్జరీ, భావోద్వేగ అనుబంధం, అప్రయత్నమైన శైలిని ప్రతిబింబించే బ్రాండ్ తత్వానికి అనుగుణంగా ఒక సృజనాత్మక నినాదాన్ని రూపకల్పన చేయడానికి ఆహ్వా నిస్తోందని 'ఫ్లైటు ఫుకెట్' ప్రచార విజేతలను ఫిబ్రవరి చివరిలో ప్రకటిం చనుండగా, ఎంపికైన విజేత జీవితాంతం గుర్తుండిపోయే ఒక విలాస మైన అంతర్జాతీయ విహారయాత్రను ఆస్వాదించే అవకాశం పొందనుందని తెలిపారు.

## వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.10 కోట్లు మంజూరు

- న్యాణత ప్రమాణాలు పాటిస్తూ వెంటనే ప్రారంభించాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు జనవరి 8(జనంసాక్షి):** వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.10 కోట్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు.తాండూర్ నియోజకవర్గంకు సంబందించిన నాలుగు మండలాల పరిధిలో



గల పలు గ్రామాలకు మహాత్మ గాంధీ జాతీయ ఉఫాది హామీ ఫథకంలో భాగంగా మహిళా సమఖ్యా భవానలు,వీఓఎ భవనాలు, ప్రభుత్వ పాఠశాలలో ప్రహరీ గోడల నిర్మాణానికై దాదాపు రూ.10 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని, నూతనంగా మంజూరైన పనులను న్యాణత ప్రమా ణాలు పాటిస్తూ వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సంబందిత అధికారులకు సూచించారు. , అదే విధంగా త్వరలోనే మరో కొన్ని గ్రామాలకు మహిళా సంఘాల భవనాలు, వీఓఎ భవనాలు, స్కూల్ కాంపౌండ్ లతో పాటు నూతన గ్రామ పంచాయతీ భవనా లు, అంగన్వాడీ భవనాలతో పాటు వివిధ పనులకు నిధులు మంజూరు అవుతాయి అని తెలిపారు.



**హయత్ నగర్, జనవరి 08 (జనంసాక్షి):** టియుటిఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలండర్ లను వారి కార్యాలయంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, రామినేని వెంకటేశ్వర్లు, ప్రధాన క కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న, తదితరులు పాల్గొని ఆవిష్కరించారు.

# అనాధలకు దుప్పట్ల పంపిణీ

**మల్కాజిగిరి జనవరి 8 (జనంసాక్షి) :** వినాయక నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నాగరాజు మానవత్వాన్ని చాటుకున్నారు. పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో రోడ్ల పక్కన నిద్రిస్తున్న అనాధలకు, వృద్ధులకు ఆయన బుధవారం రాత్రి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చలిలో ఆశ్రయం లేక రోడ్లపై అవస్థలు పడుతున్న నిరుపేదలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నవారు సేవా దృక్పథంతో ముందుకు వచ్చి పేదలను ఆదుకోవాలని ఆయన కోరారు. తమ వంతు సహాయంగా చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా బాధితులకు కొంతైనా ఊరట లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# అతివేగం అజాగ్రత్తగా నడుపుతూ రెండు వాహనాలు ఢీ

## ప్రమాదంలో నలుగురికి గాయాలు

**చేవెళ్ల, జనవరి 08 (జనంసాక్షి):** అతివేగం అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో నాలుగురికి స్వల్పగాయాలు అయ్యాయి. ఈసంఘటన గురువారం మద్యాహ్నం చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని దామరిగిద్ద స్టేజ్ వద్ద జరిగింది. భాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి వికారాబాద్ వెళ్తున్న ట్రాలీ ఆటో వికారాబాద్ నుంచి హైదరాబాద్ వస్తున్న కారు ఈ రెండు వాహనాలు చేవెళ్ల మండల పరిధిలోని దామరిగిద్ద స్టేజ్ వద్ద అతివేగంగా వచ్చి ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. దీంతో కారులో బెలూన్స్ ఓపెన్ కావడంతో కారు ఉన్న ఇద్దరికి ఎలాంటి గాయాలు కాలేదు. ఎదురుగా వచ్చిన అశోక్ లిలాండ్ ఆటో డ్రైవ్ చేస్తున్న బాల్రాజ్ కు స్వల్పగాయలు అయ్యాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు నుజ్జునుజ్జ అయ్యాయి. కారు అతివేగంగా వచ్చి ఆటోను ఎదురుగా ఢీకొట్టిందని ఆటో డ్రైవర్ భాడితుడు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో ఆటో వెనుకాలనే వస్తున్న బైక్ కు తగలడంతో బైక్పై ఉన్న భార్యభర్తలు, ఇద్దరు పిల్లలు దూరంగా పడిపోయారు. భార్యభర్తలైన సోయాబ్, పాతిమాబేగంలకు స్వల్పగాయాలు అయ్యాయి. బైక్ పై ముందుకూర్చున బాలుడు ఆమ్లా ముక్కుకు తీవ్రగాయం అయ్యింది. దీంతో వారందరిని 108 అంబులెన్స్లో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి స్వల్పగాయాలు కాగా బాలుడికి





తీవ్రగాయాలు అయ్యాయని వైద్యులు స్పష్టం చేశారు. గాయాలైన భార్యభర్తలు హైదరాబాద్ నుంచి కర్నాటక రాష్ట్రంలోని గులర్చాకు పిల్లలతో కలిసి బైక్ పై వెళ్తున్నారు. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పిల్చుకున్నారు. అయితే ప్రమాదంకు కారణమైన కారు లో ఉన్న ఇద్దరు వ్యక్తులు కారును అక్కడే వదిలేసి ప్రమాద స్థలం నుంచి ఎవ్వరికి చెప్పకుండా తప్పించుకున్నారని ఆటో డ్రైవర్ బాలరాజ్ ఆరోపించారు. ఈ మేరకు పోలీస్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శంషాబాద్ పీఎస్ పరిధిలో హ్యాష్ ఆయిల్ కేసు నమోదు



**రాజేంద్రనగర్, జనవరి 8(జనంసాక్షి):** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో హ్యాష్ ఆయిల్ అక్రమంగా కలిగి ఉండి అమ్మేందుకు ప్రయత్నించిన ఇద్దరు యువకులను శంషాబాద్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు ఊట్‌పల్లి గ్రామంలోని శ్రీకృష్ణ హాస్పిటల్ సమీపంలోని బహిరంగ ప్రదేశంలో తనిఖీలు నిర్వహించగా, టేకు చెట్టు కింద అనుమానాస్పదంగా ఉన్న డింబకేశ్వర నాగ ప్రణవ్ (26) యెర్ర శ్రీనివాసులు (21) వద్ద నుంచి ఒక సీసా హ్యాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గోవా నుంచి హ్యాష్ ఆయిల్ తెచ్చి వినియోగించడంతో పాటు విక్రయించేందుకు ప్రయత్నించినట్లు విచారణలో వెల్లడైంది. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# ఎక్సైజ్ స్టేషన్‌లో నేడు రెండు వాహనాల వేలం

## ఎక్సైజ్ ఇన్చార్జ్ సిఐ రాణి



**తాండూరు జనవరి 8(జనంసాక్షి):** ఎక్సైజ్ స్టేషన్ లో నేడు రెండు వాహనాల వేలు వేయనున్నట్లు.. ఎక్సైజ్ ఇన్చార్జ్ సిఐ రాణి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో మధ్యానం 12గంటలకు వాహనాల వేలం పాట నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్చార్జ్ సిఐ రాణి మాట్లాడుతూ వివిధ కేసుల్లో పట్టుబడిన రెండు వాహనాలు హీరో హోండా ప్యాషన్, మహేంద్ర జీతో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొన్న వాహనాలు సొంతం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ శంకర్



**దోమ జనవరి 08 (జనంసాక్షి):** దోమ మండలం కేసీలమ్మ తండా, బాధ్య నాయక్ తండా ను గ్రామ సర్పంచ్ శంకర్ ఆకస్మికంగా సందర్శించాడు. విద్యార్థుల రీడింగ్, రైటింగ్, నైపుణ్యాలు పాఠ్య పుస్తకాలు వర్క్ బుక్కులు, నోట్ బుక్ లను పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న మిడ్ డే మిల్ కార్యక్ర మాన్ని గురించి కూడా సిబ్బందితో చర్చించారు. మిడ్ డే మిల్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్ నాయక్, ఉపాధ్యాయుల బృందం, అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడి టీచర్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యం

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**చేవెళ్ల, జనవరి 08 (జనంసాక్షి):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు నడుంబిగించాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చేవెళ్ళ మున్సిపల్ లో కేజీఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...?ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు మహాలక్ష్మి పథకం వంటి అంశాల్లో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయంలో బిఆర్ఎస్ చేసిన? అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, అభ్యర్థుల విజయం కోసం సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.?ఈ సమావేశంలో దేశమొల్ల ఆంజనేయులు, పట్లోల్ల క్రిష్ణా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, కర్నే శివప్రసాద్, దండు సత్యనారాయణ, దప్పు చందు, నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి జనవరి 8(జనంసాక్షి):** గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రామ యాదవ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని సంజయ్ నగర్ నుండి సత్యనారాయణ కేఫ్ వెళ్లే ప్రధాన రహదారి 13 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణపు పనులను ఆమె ప్రారంభించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి నాయకులు మేకల రామ యాదవ్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లెడు చౌదరి

# గూడెం మండల్ మారబోతుందా!

**జిల్లేడు చౌదరిగుడా (జనంసాక్షి):** గత ప్రభుత్వంలో ముందు వెనుక చూసుకోకుండా మండలాలు జిల్లాలు ఏర్పాటు చేశారని నేటి ప్రభుత్వం చెప్పుకొస్తుంది ఇందులో భాగంగానే జిల్లెడు చౌదరి గూడెం మండలం కూడా ఇలాగే ఉంటుందా మారుతుందా అని చాలామంది చర్చించుకుంటున్నారు అదేవిధంగా మండలంలో ఏ ఒక్క అధికారికి ప్రభుత్వ సొంత భవనం లేదు అన్ని శాఖలఅధికారులు కూడా అద్దె భవనంలోనే పాలన కొనసాగిస్తున్నారు మండలం మారెందుకు ఇది ముఖ్య కారణం అని చాలామంది భావిస్తున్నారు దీనిపైన ప్రస్తుత ఎమ్మెల్యే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

## మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షునిగా కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దళిత యువకుడు కోస్గిసురేందర్ ఎన్నిక



**మోమిన్ పేట జనవరి 8 (జనంసాక్షి):** మోమిన్ పేట మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎన్కెపల్లి సర్పంచ్ కోస్గి సురేందర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గురువారం మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో అధ్యక్షునిగా ఎన్కెపల్లి గ్రామానికి చెందిన కోస్గిసురేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కోసిగి సురేందర్ మాట్లాడుతూ.. నా పై నమ్మకముంచి నన్ను అనగా కోస్గి సురేందర్ సర్పంచ్ ఎన్కెపల్లి మోమిన్ పేట మండల సర్పంచుల కోరం అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మరియు అన్ని గ్రామాల సర్పంచులందరికి కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులకు, పెద్దలందరికీ నా మిత్రులందరికీ , కార్యకర్తలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు ఈ సందర్భంగా కోసిగి సురేందర్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి , ఈ సందర్భంగా కోసిగి సురేందర్ మాట్లాడుతూ.. సర్పంచుల సమస్యల పరిష్కారము, సర్పంచుల సంక్షేమం దిశగా ఈ సందర్భంగా కోసిగి సురేందర్ మాట్లాడుతూ.. ముందుకు వెళ్తానని కృతజ్ఞత తో తెలుపుకుంటున్నాను.

## చేవెళ్ల మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక



**చేవెళ్ల, జనవరి 08 (జనంసాక్షి):** చేవెళ్ల మండల సర్పంచ్‌ల సంఘం కార్యకవర్గం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్స్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షుడు రెడ్డిశెట్టి మధుసూదనుప్తా ఆధ్వర్యంలో చేవెళ్ల మండల సర్పంచ్ సంఘం నూతన కార్యవర్గం ఏక గ్రీవంగా నియమించారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడుగా లొంక శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా లావణ్య రాజాశేఖర్, ఆశోక్, మనిలారెడ్డి, రాములు, ప్రధాన కార్యదర్శిగా నక్క బుచ్చిరెడ్డి, కార్యదర్శులుగా మహిపాల్ రెడ్డి, జి. శ్రీనివాస్, సింధూర, జాయింట్ సెక్రటరీలుగా అనురాధ, బుచ్చయ్య, నిర్మాల, లావణ్య తదితరులను నియమించారు. దీంతో పాటు కార్యవర్గం సభ్యులను సైతం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...తనపై ఉన్న నమ్మకంతో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా ఎంపికచేయడం సంతోషంగా ఉందన్నారు. తన ఎన్నికకు సహకరించిన సర్పంచ్ లకు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లోని సమస్యల పరిష్కరం కోసం చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో గ్రామాల అభివృద్ధికి నిధులు తీసుకువస్తామన్నారు. అనంతరం సర్పంచ్ల సంఘం నూతన కార్యవర్గంను ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,, నక్క బుచ్చి రెడ్డి, మాధవి రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్లు జనార్ధన్ రెడ్డి, దావల్గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, ప్రభాకర్, నర్సింలు, లక్ష్మణ్ గౌడ్, పైండ్ల మధుసూధన్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అండగా ఉంటా



**మాజీ ఉపసర్పంచ్ వంగ వెంకటరమణారెడ్డి**

**శామీర్ పేట్, జనవరి 1(జనంసాక్షి):** మూడు చింతలపల్లి మున్సిపల్ ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధి దారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మూడు చింతలపల్లి మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగ వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మూడు చింతలపల్లి మున్సిపల్ లో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు మహంకాళి ఆంజనేయులు చారి ,జయలక్ష్మి, కి మంజూరైన ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మూడు చింతలపల్లిలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణపు పనులు ప్రారంభించలేదని నా దృష్టికి వచ్చింది. స్వయంగా లబ్ధిదారులతో మాట్లాడి, పనులు ఎందుకు ప్రారంభించడం లేదని కారణాలు తెలుసుకున్నాను. దీనితో లబ్ధిదారులు మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందులతో ఇంటి పనులు ప్రారంభించడం లేదని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందిస్తే, పను లను ప్రారంభిస్తామని చెప్పారు. దీంతో స్పందించిన వెంకటరమణారెడ్డి గ్రామంలోని ఐదు ఇందిరమ్మ ఇండ్లను దత్తత తీసుకొని ఇంటికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి పనులు ప్రారంభించుటకు శ్రీకారం చుట్టానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రాజేంద్ర ప్రసాద్ గౌడ్, వేణుగోపాలరావు, కాంగ్రెస్ నాయకులు, సదాశివారెడ్డి, జక్రిపోతుల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అంత్యక్రియల నిమిత్తం
### ఆర్థిక సహాయం అందజేత



**బొంరాస్ పేట, జనవరి 8(జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బోల్లి అనంత్ రెడ్డి ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు విజయం సాధించకపోయినా ఇచ్చిన మాట ప్రకారము పేద కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. మండల కేంద్రంలోనికి చెందిన చౌదర్పల్లి నర్సింలు,డప్పు మనెప్ప మృతి చెందడంతో తాను అందుబాటులో లేకున్నా స్థానిక నాయకుల ద్వారా గురువారం అంత్యక్రియల నిమిత్తము ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ గౌడ్,అనంత్ గౌడ్,అనిల్,రామకృష్ణ, గఫార్,లచ్చప్ప,మహేష్,శ్రీనివాస్,నర్సింలు తదితరులు ఉన్నారు.

## జనహృదయ నేత విఠల్ నాయక్ జన్మదిన వేడుకలు
### వివిధ పార్టీల నేతల జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**తాండూరు జనవరి 8(జనంసాక్షి):** జనహృదయ నేత వర్త్య విఠల్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం తాండూరు పట్టణం ఆదర్శనగర్ లోని వినాయక కన్వెన్షన్ లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ జన్మిందిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని జనహృదయ నేత విఠల్ నాయక్ చే కేక్ కట్ చేయించారు. శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మరెన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని మన సారా ఆకాంక్షించారు. ఈ వేడుకలో విదపార్టీల నాయకులు,తన అభిమానులు కుటుంబ సభ్యులు విఠల్ నాయక్ సతిమని వర్త్య కిష్టమ్మ ,కూతురు వర్త్య ప్రశాంతి ,సురేష్,రవి పాల్గొన్నారు.



### అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న
## వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకుడు పుల్లగూర్ల భీమ్ రెడ్డి..!!

**నవాబుపేట్, జనవరి 8. (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అయినటువంటి పులుమామిడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అయినటువంటిపుల్లగూర్ల భీమ్ రెడ్డి గత రెండు నెలల నుండి అనారోగ్యం తో బాధపడుతున్నటువంటి సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొంది పులుమామిడి గ్రామంలలో నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య గురువారం విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకుని భీమ్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరమర్శించారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట్ మండలం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అయినటువంటి భీమ్ రెడ్డి అనారో గ్యానికి పాటుపడటం ఎంతో బాధాకరమని ఆయన అన్నారు. నాకున్న అనుభవాలతో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి నా వంతు సహకరాలు అందిస్తానాన్ని ఆయన అన్నారు. మండల సీనియర్ నాయకుడుమాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి తొందరగా అనారోగ్యం నుండి కోలుకోవాలని ఆయన అన్నారు. మాజీ సర్పంచ్ అయినటువంటి భీమ్ రెడ్డి అనారోగ్యంతో కుంటపడుతున్నటువంటి



సమస్యలను తీసుకొని వారికున్నటువంటి సమస్యలను తన వంతు బాధ్యతగా ఆస్పత్రిలో డాక్టర్లతో మాట్లాడి మీ ఆరోగ్యాన్ని బాగు పడింది విధంగా ధనవంతు సహాయ సహకారాలు చేస్తానని ఆయనతో మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి మాట్లాడుతూ మీరు నా ఆరోగ్యం పరిస్థితిల గురించి విమర్శించడానికి రావడమే మాకు గొప్ప సహకారం మీరు మా ఇంటికి రావడంతో మీకు ధన్యవాదాలు అని తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో చైతన్యానికి కృషి చేయాలి

- మండల విద్యాధికారి హరిలాల్
- ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి
- ముగిసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం



**బొంరాస్ పేట, జనవరి 8 (జనంసాక్షి):** మండల పరిధిలోని రేగడిమైలారం గ్రామంలో గత ఏడు రోజులపాటు కోడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్- 2 సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శీతాకాల ప్రత్యేక శిబిరం గురువారం ముగిసింది. చివరి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాధికారి హరిలాల్,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని జాతీయ సేవా సంస్థల్లో ఎన్ఎస్ఎస్ అత్యంత ఎక్కువమంది వాలంటీర్లను కలిగిన ఏకైక సంస్థ అని,పశువైద్య శిబిరం,ఉచిత వైద్య శిబిరం వంటివి ఈ శిబిరం యొక్క ప్రత్యేకతలన్నారు. విద్యార్థులు సేవా కార్యక్రమాలను కొనసాగించి గ్రామాలలో చైతన్యానికి కృషి చేయాలన్నారు. ఏడు రోజులపాటు వాలంటీర్లు నిర్వహించిన కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ, ఉపసర్పంచ్ చంద్రప్ప,పంచాయతీ కార్యదర్శి నాగరాజు,కళాశాల వైస్ ప్రిన్సిపల్ రఫియా ఖానం,రాంబాబు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్,డాక్టర్ ఈ.సోమ్లా, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.